Andhra Jyothy Dt- 23/02/17.



నూతనంగా నిర్మించిన మెట్రో రైలు కార్పొరేట్ భవనం

# బేగంపేటకు మారిన మెట్రో కార్యాలయం

## గ్రీన్‌బిల్డింగ్ కాన్సెప్ట్‌తో పర్యావరణ హితంగా భవన నిర్మాణం

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్‌సిటీ: బేగంపేట పోలీస్‌లైన్స్‌లో నిర్మించిన కార్పొరేట్ భవనంలోకి హైదరాబాద్ మెట్రోరైల్ కార్యాలయాన్ని తరలించారు. సుమారు రూ.10 కోట్లతో ఆధునిక హంగులతో మెట్రోరైల్ కార్యాలయాన్ని నిర్మించారు. బుధవారం మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి కార్యాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఇప్పటి వరకు సైఫాబాద్‌లో ఏజీ కార్యాలయం ఎదురుగా ఉన్న భవనంలో హెచ్‌ఎంఆర్ కార్యకలాపాలు కొనసాగాయి. అక్కడ సరిపడా స్థలం లేకపోవడంతో పక్కనే ఉన్న భవనాలను అద్దెకు తీసుకొన్నారు. హెచ్‌ఎంఆర్‌లో పనిచేసే వారందరికీ ఒకే భవనం ఉండాలనే ఉద్దేశ్యంతో బేగంపేట మెట్రో కార్పొరేట్ కార్యాలయాన్ని గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌తో నిర్మించారు. సుమారు 2వేల గజాల స్థలంలో 5 అంతస్థుల్లో నిర్మించిన ఈ భవనంలో మొత్తం 50వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఉంది. పర్యావరణ హితంగా, సహజ సిద్ధమైన వెలుతురు వచ్చేలా భవన నిర్మాణాన్ని చేపట్టారు. బేగంపేట పోలీస్ లైన్స్‌లో మెట్రో స్టేషన్ పక్కనే ఈ భవనం ఉండడం ఎంతో ప్రత్యేకత. కాగా ఇప్పటి వరకు ఉన్న మెట్రో రైల్ భవనాన్ని జీహెచ్ఎంసీకి అప్పగించారు. ఇక నుంచి బేగంపేటలోని మెట్రో కార్యాలయం నుంచే పూర్తిస్థాయిలో కార్యకలాపాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.



పూజలు చేస్తున్న ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి